## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మించాలి

- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు
- ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిశీలన

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన సముదాయాన్ని నిర్మించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదుల సముదాయాన్ని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ముత్యం వెంకన్న, ఎడ్ల వేణుమాధవ్, చిట్యాల జనార్ధన్, మంగళంపల్లి కన్న, మార్నేని రఘు, జేరిపోతుల వెంకన్న, అంబరీష, మడత వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.



కళాశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

డోర్నకల్/ పెద్దవంగర/ గార్ల/ బయ్యారం, జూన్ 13: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల హెచ్చరించారు. శుక్రవారం డోర్నకల్, గొల్లచర్ల, చిల్కోడు, ముల్కలపల్లి గ్రామాల్లో విత్తనాలు, ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. డీఏవో మాట్లాడుతూ రైతులకు బిల్లు ఇవ్వాలని సూచించారు. స్టాక్ బోర్డులో వివరాలు ఎప్పటికప్పుడు రాయాలన్నారు. నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ రద్దు చేసి, కేసు నమోదు చేస్తామన్నారు. ఏవో మురళీ మోహన్ పాల్గొన్నారు. పెద్దవంగర మండలంలో విత్తన, ఎరువుల షాపులను ఏవో స్వామి తనిఖీ చేసి మాట్లాడారు. ఏఈవోలు రాజు, యశస్విని, విశ్వశాంతి పాల్గొన్నారు. గార్లలో విత్తన షాపులను ఏవో రామారావు, ఎస్సై రియాజ్‌పాషా తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. బయ్యారం మండలం కొత్తపేటలోని దివ్య ఫెర్టిలైజర్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ఏవో రాంజీనాయక్, ఎస్సై తిరుపతి తనిఖీలు నిర్వహించారు.



డోర్నకల్: రికార్డులు పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

మరిపెడ/ తొర్రూరు, జూన్ 13: జిల్లాలో శుక్రవారం పలుచోట్ల రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. శుక్రవారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం, చిల్లంచర్ల, తొర్రూరు మండలం మడిపల్లి, పోలెపల్లి నిర్వహించగా, డిప్యూటీ తహసీల్దార్ సుచిత్ర, తహసీల్దార్ జీ శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్ఐ శరత్ చంద్రగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్య, మడిపల్లి మాజీ సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య పాల్గొన్నారు.



తొర్రూరు: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



మరిపెడ: అబ్బాయిపాలెంలో రెవెన్యూ సదస్సు

## టీచర్లు అంకితభావంతో పనిచేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : టీచర్లు అంకితభావంతో పనిచేయాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండలంలోని పర్వతగిరి, హజారియా తండా, రోటిబండ తండా, కేవ్లా తండాల్లో విద్యార్థులకు బుక్స్, యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలన్నారు. మందుల శ్రీరాములు, లింగమూర్తి, మౌనిక, రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**పాత ఫర్నీచర్ కావలెను**
★స్కూల్‌కు సంబంధించిన పాత ఫర్నీచర్ కావలెను. వెంటనే సంప్ర: శ్రీ భువనేశ్వరీ అప్పర్ ప్రైమరీ స్కూల్, సెల్: 8465877022.
NTW-337020

**WATER PROOFING**
★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్: వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

**WANTED**
★హనుమకొండలో గల ప్రముఖ కార్ డెకార్స్ నందు పనిచేయుటకు కార్ ఎలక్ట్రిషన్స్, సూపర్‌వైజర్స్ (Female) మరియు కార్ వాషింగ్ చేయుటకు Male/Female వర్కర్స్ కావలెను. సెల్: 7995621165, 6303776310.
NTW-307

**CHANGE OF NAME**
★I Madipelly srinivas R/o:H.no:9-8-63 Yellambazar, Girmajipet, Warangal .Warangal dist. My Name changed from Madipelly Srinivasulu to Madipelly Srinivas for all purposes.
NTW-000

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

★I, ADDIKILA MANASA D/o ADDIKILA SRINIVAS (New Name) previously called as VANGA MANASA W/o VANGA CHAITANYA KUMAR (Old Name) and Residing at H.No.1-1-47/4, Chaitanyapuri Colony, Opp. NIT, Hanumakonda Dist-506004, TG.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# గుప్పుమంటున్న గుడుంబా

- యథేచ్ఛగా కొనసాగుతున్న తయారీ
- ఖరీదైన కార్లలో నల్లబెల్లం, పటిక రవాణా
- అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నట్లు ఆరోపణలు
- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అమలైన నిషేధం

నర్సింహులపేట, జూన్ 13: గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక రవాణా జిల్లాలో జోరుగా సాగుతోంది. దళారులు మారుమూల గ్రామాలు, తండాలకు సైతం సరఫరా చేస్తుండగా యథేచ్ఛగా గుడుంబా తయారు చేస్తున్నారు. తమ కార్యాలయాలకు కూతవేటు దూరంలో గుడుంబా అమ్మకాలు చేస్తున్నా అధికారులు నియంత్రించకపోవడంపై ప్రజలు ఆగ్రహిస్తున్నారు. అంతా తెలిసి పోలీసులు చూసీ చూడనట్లుగా ఉండటం, ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

**రవాణాలో అనుమానం రాకుండా..**

నల్లబెల్లం, పటిక రవాణాలో ఎవరికీ అనుమానం రాకుండా దళారులు ఖరీదైన కార్లను ఉపయోగిస్తున్నారు. కారు డిక్కీల్లో వేసుకొని తరలిస్తున్నారు. ఇటీవల పలు కార్లు పట్టుబడటంతో ఈ విషయం స్పష్టమైంది. తొర్రూరు మండలంలో నాంచారిమడూరు స్టేజీ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా కారులో 16 బస్తాల నల్లబెల్లం, 30 బస్తాల పటిక పట్టుకుని కేసు నమోదు చేశారు. కేసముద్రం మండలంలోని పూర్వతండా శ్మశానవాటిక సమీపంలో పోలీసులు తనిఖీ చేస్తుండగా 10 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటిక లభించడంతో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దంతాలపల్లి మండలం ఆగాపేట నుంచి ట్రాక్టర్‌లో నిదానపురం తరలిస్తుండగా 4.5 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పటికతోపాటు ట్రాక్టర్ సీజ్ చేసి, నలుగురిపై కేసు నమోదు చేశారు.

**ముడుపులు తీసుకొని..**

నర్సింహులపేట మండలం జగ్గుతండా జీపీ పరిధిలోని ఓ తండాలో నల్లబెల్లం తరలిస్తున్న కారు పట్టుకున్న అధికారులు జేబులు తడపడంతో వదిలేసినట్లు తెలిసింది. అలాగే అజ్మీరాతండా జీపీ పరిధిలోని సేవాలాల్ ఆలయ సమీపంలోనూ కారులో ఇటీవల బెల్లం పట్టుకుని పెద్ద ఎత్తున వసూలు చేసి వదిలేసినట్లు సమాచారం. నెల వారీ మామూళ్లతో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బహిరంగంగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అంటున్నారు.



గుడుంబా తయారీ బట్టీ

**బీఆర్‌ఎస్ పాలనలో పూర్తిగా నిషేధం**

గ్రామాలు, తండాల్లో బెల్టు షాపుల సంఖ్యకు సమానంగా గుడుంబా విక్రయ కేంద్రాలు ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. లిక్కర్ కొనే స్థోమత లేనివారు గుడుంబా తాగడంతో ఆరోగ్యం పాడై మృతిచెందుతున్నారు. దీంతో వారిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ పాలనలో గుడుంబా తయారీపై ఉక్కుపాదం మోపింది. గుడుంబా తయారీకి వాడే నల్లబెల్లం రవాణాపై పూర్తిగా నిషేధించింది. తెల్లబెల్లం విక్రయాలపై కూడా ఆంక్షలు పెట్టింది. గుడుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపింది. వారికి ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యమిచ్చింది. కానీ, కాంగ్రెస్ సర్కారు వచ్చాక తిరిగి తండాల్లో గుడుంబా గుప్పుమంటోంది. వ్యవసాయ బావుల వద్ద, తండాల్లో ఇండ్ల సమీపంలో బట్టీలు ఏర్పాటు చేసుకొని గుడుంబా తయారు చేస్తున్నారు. తయారు చేసిన గుడుంబాను రాత్రివేళల్లో చేరవేస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా నల్లబెల్లం, పటిక రవాణాపై నిషేధం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పెద్ద చెరువుపై పాలకుల చిన్నచూపు

- కాల్వలు సరిగా లేక ఏటా రైతుల ఇబ్బందులు
- గోదావరి నీళ్లు రానీయకుండా మంత్రుల కుట్ర
- బయ్యారంలో వామపక్ష పార్టీల రాస్తారోకో

బయ్యారం, జూన్ 13: బయ్యారం పెద్ద చెరువును పాలకులు చిన్నచూపు చూస్తున్నారని వామపక్ష పార్టీల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మండా రాజయ్య, బిల్లకంటి సూర్యం, కళింగరెడ్డి అన్నారు. బయ్యారం చెరువు కాల్వల శాశ్వత మరమతులు వెంటనే చేపట్టాలని, బయ్యారం చెరువుకు గోదావరి జలాలు రప్పించాలని న్యూడెమోక్రసీ, సీపీఎం, న్యూడెమోక్రసీ మాస్‌లైన్, సీపీఐ ఆధ్వర్యంలో బయ్యారం ప్రభుత్వ ఆస్పత్రి నుంచి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ తీశారు. బస్టాండ్ సెంటర్‌లోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి కాంగ్రెస్ సర్కారు వరకు అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనా చెరువు కాల్వలు, తూములు రిపేర్ చేయలేదన్నారు. తూములు శిథిలావస్థలో ఉన్నందున నీళ్లు వదిలితే వృథాగా పోతాయని తెలిపారు. చెరువు తెగిన సమయంలో కట్ట పోయడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. గోదావరి నీళ్లు తలాపున ఉన్నప్పటికీ ఉపయోగం లేదని, ఆంధ్ర వలసవాదులు మరోసారి జలదోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. అందుకు నిదర్శనం సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకు రావాల్సిన నీళ్లను టీడీపీ ప్రభుత్వం నుంచి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావు పాలేరు తరలించకపోయాడని పేర్కొన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు బయ్యారాన్ని ఎడారి చేసే కుట్రచేస్తున్నారని ఆరోపించారు. గోదావరి జలాలను బయ్యారం చెరువుకు అందించకుంటే భవిష్యత్తులో దశల వారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు రామగిరి భిక్షం, నంబూరి మధు, తుడుం వీరభద్రం, నేతకాని రాకేశ్, రామచంద్రుల మురళి, తోకల వెంకన్న, ఏపూరి వీరభద్రం, అంగిరేకుల నాగేశ్వరరావు, చంటి, జక్కుల యాకయ్య, పూజల లచ్చయ్య, మంగీలాల్, సంఘున్న, వీరబోయిన ఐలయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

## విద్యార్థులను సర్కారు బడుల్లో చేర్పించాలి

కొత్తగూడ, జూన్ 13: విద్యార్థులను సర్కారు బడుల్లో చేర్పించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బడిబాట కార్యక్రమంలో మంత్రి పాల్గొన్ని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని గోవిందాపురంలో ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి విడతలో రానివారికి రెండో విడతలో తప్పనిసరిగా వస్తాయన్నారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం

తొర్రూరు, జూన్ 13: గ్రామాల అభివృద్ధే ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం ఫత్తేపురం, చర్లపాలెం, గోపాలగిరి, హరిపిరాల, కర్కాల గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా నిధులు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఫత్తేపురానికి రూ.10లక్షలు, చర్లపాలెంకు రూ.12లక్షలు, గోపాలగిరికి రూ.5లక్షలు, హరిపిరాలకు రూ.19.50లక్షలు, కర్కాలకు రూ.7లక్షలు మంజూరైనట్లు వివరించారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులతోపాటు తాగునీరు, సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

## విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతిచెందిన వారికి శుక్రవారం పట్టణంలో కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే మృతుల కుటుంబ సభ్యులకు తగిన సాయం అందించాలని కోరారు. పట్టాభి లక్ష్మయ్య, మైస శ్రీనివాస్, పెద్ది వెంకన్న, మట్యానాయక్, వెంకట్, శ్రీహరి పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

కురవి, జూన్ 13: ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా పాఠశాలలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అనుమతులు లేని స్కూళ్లపై దృష్టి సారించాలని కోరారు. ఫీజుల నియంత్ర చట్టం అమలు చేయకపోవడంతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు బానోత్ దేవానాయక్, కిషన్‌నాయక్, రాందాస్‌నాయక్, మున్నానాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

## సీపీఐ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ

కురవి, జూన్ 13: జూలై 5, 6 తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగే సీపీఐ జిల్లా 3వ మహాసభల లోగోను పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని సీపీఐ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కన్నె వెంకన్న, కలగూర నాగరాజు, ఇరుగు సుగుణ, నిలుగొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భారీగా నల్లబెల్లం, పటిక పట్టివేత

నెల్లికుదురు, జూన్ 13: వాహనంలో తరలిస్తున్న నల్లబెల్లం, పటికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై చిర్ర రమేశ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ వాహన డ్రైవర్ పోలీసులను చూసి ఆపకుండా వేగం పెంచాడు. దీంతో అనుమానం వచ్చి పోలీసులు వెంబడించి పట్టుకొని తనిఖీ చేశారు. 45 బస్తాల్లో 22.50 క్వింటాళ్ల నల్లబెల్లం, 5 బస్తాల్లో 2.50 క్వింటాళ్ల పటిక లభించాయి. వాటి విలువ రూ.2.50లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను విచారించగా బీదర్ నుంచి మహబూబాబాద్ చుట్టు పక్కల గ్రామాల్లో గుడుంబా తయారీదారులకు విక్రయించేందుకు తీసుకువస్తున్నట్లు చెప్పారని పేర్కొన్నారు. భూక్యా అరుణ్, బాదవత్ సుమన్, బానోత్ గణపతి, బానోత్ రవీందర్, కార్తీక్‌పై కేసు నమోదు చేయగా, వారిలో బానోత్ రవీందర్, కార్తీక్ ఇద్దరు పరారీలో ఉన్నట్లు వివరించారు. నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.



పట్టుకున్న నల్లబెల్లం, పటిక చూపుతున్న ఎస్సై

## గోపాలపురం పాఠశాలలో పుస్తకాల పంపిణీ

గార్ల, జూన్ 13: ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను గోపాలపురం జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఎం వీరభద్రరావు శుక్రవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం రామచంద్రు, ఉపాధ్యాయులు శివ, శంకర్, మధు, వీరభద్రం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం

మరిపెడ/ పెద్దవంగర/ డోర్నకల్, జూన్ 13: జిల్లా వ్యాప్తంగా పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. 'అమ్మ మాట – బడిబాట' కార్యక్రమంలో భాగంగా మరిపెడ పురపాలక సంఘం పరిధి అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను 30నెలలు వయసు పూర్తయ్యాక అంగన్‌వాడీ బడిలో చేర్పించాలని సూచించారు. పిల్లలకు ఆటపాటలతో విద్య నేర్పించనున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, కే రేణుక, రాంబాయి, రజిని, దోమల శ్రీలత పాల్గొన్నారు. పెద్దవంగర మండలం గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్ చేయించారు. డోర్నకల్ మండలం మల్లాయకుంట తండా ఎంపీపీఎస్‌లో అడ్మిషన్స్ పొందిన ఏడుగురు విద్యార్థులకు ఎంఈవో అంగోత్ లక్ష్మా అక్షరాభ్యాసం చేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం వీరభద్రరావు, హెచ్‌ఎం అంగోత్‌బాబు, ఉపాధ్యాయుడు అంగోత్ రమేశ్ పాల్గొన్నారు.



మరిపెడ: అంగన్‌వాడీలో టీచర్స్



పెద్దవంగర: గంట్లకుంటలో అక్షరాభ్యాసంలో ఉపాధ్యాయులు



డోర్నకల్: మల్లాయకుంట తండా సామూహిక అక్షరాభ్యాసం చేస్తున్న ఎంఈవో అంగోత్ లక్ష్మా

## ఆర్టీసీ బస్సులు అన్ని గ్రామాలకు నడుపుతాం

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : ఆర్టీసీ బస్సులు జిల్లాలోని అన్ని గ్రామాలకు నడిపేలా చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపో పరిధిలో డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహించారు. ప్రధానంగా జిల్లాలో సింగారం, మునిగల వీడు, నల్లెల, మట్టెవాడ, మరిపెడ బంగ్లా, రాంపూర్‌కు బస్సు సర్వీసులు నడపాలని ప్రజలు కోరారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## ఓపెన్ టెన్త్‌లో ప్రవేశాలు ప్రారంభం

నెల్లికుదురు, జూన్ 13: ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ సీహెచ్ జీవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బడి మధ్యలో మానేసిన విద్యార్థులు, రెగ్యులర్‌గా చదవడానికి వీలుకాని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓపెన్ పదో తరగతి, ఇంటర్ మెమోలు అన్ని రకాల ఉద్యోగాలకు అర్హత కలిగి ఉంటాయని పేర్కొన్నారు. ఈ ప్రవేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగుతాయని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9908234819 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## 19న స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు

కురవి, జూన్ 13: ఈ విద్యాసంవత్సరం స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల ఎంపికలు ఈనెల 19వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ బాలాజీ తెలిపారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఫొటో, ఆధార్‌కార్డు, జనన, ధ్రువీకరణ, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో (టీజీ స్పోర్ట్స్ లేదా హెచ్‌టీటీపీ//టీజీఎస్ఎస్.తెలంగాణ.జీవోవీ.ఇన్) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సెలక్షన్స్‌కు హాజరయ్యే విద్యార్థులు 2016, మే 1 నుంచి 2017 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

నెల్లికుదురు, జూన్ 13: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో రాష్ట్రస్థాయిలో 1,446వ ర్యాంక్ సాధించిన బానోత్ సోమన్న, డైట్ సెట్‌లో ప్రతిభ కనబరిచిన పరమేశ్వరిని శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ ఖాదర్ షరీఫ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్ సౌకర్యం ఉంటాయని తెలిపారు. అధ్యాపకులు శ్రీను, కవిరాజు, రఘురాం, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుధాకర్, మహేందర్, రామ్మూర్తి, బాబు, యాకన్న, సతీశ్, అనిల్‌కుమార్, సుభాశ్, అధ్యాపకేతర సిబ్బంది సైదా, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

## ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

డోర్నకల్, జూన్ 13: డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో సర్వర్ మసూద్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌వో రవిరాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అర్హత లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజిక్షన్లు, యాంటీ బయాటిక్స్, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తుండగా చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేశారు. అర్హత లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉప మాస్ మీడియా అధికారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, రాకేశ్ పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే పట్టాలివ్వాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : ప్రభుత్వ భూమిలో 70 ఏళ్లుగా సాగు చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గార్ల మండలం మద్దివంచ రెవెన్యూ పరిధిలో 116, 119 సర్వే నంబర్లలో ఉన్న 900 ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజన, గిరిజనేతర రైతులు 70 ఏళ్లుగా సాగు చేస్తున్నారని, ఆ భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి రుణ సౌకర్యం, రైతు భరోసా వంటివి రాకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. గుగులోత్ సక్రు, శ్రీధర్, బోనగిరి మధు, బాబురావు, భద్రయ్య, రంగారావు, మల్లేశ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు, రైతులు

## రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు, జూన్ 13: మండలంలోని ఉగ్గంపల్లి మంచ్యా తండాకు చెందిన ధరంసోతు లక్ష్మణ్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తనకు సోదరుడైన (సమీప బంధువు) లక్ష్మణ్ పార్థివ దేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, నాయకులు ధన్‌సింగ్, హీర్యానాయక్, హరినాయక్, సుక్యా, రామచంద్రు ఉన్నారు.

## బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను రద్దు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను వెంటనే రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీఈవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణ శివారులోని గిరిజన భూములను కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్ భవనం కట్టారని, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు ప్రభుత్వం నుంచి పర్మిషన్ లేదని పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యం పట్టణవాసులను మాయమాటలు చెప్పి మోసం చేసిందని, వెంటనే విద్యాశాఖ అధికారులు పూర్తి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. బోడ రమేశ్‌నాయక్, హాతిరాం, భూక్య శ్రీను, రవీందర్, లాల్ సింగ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

నర్సింహులపేట/ మరిపెడ/ డోర్నకల్, జూన్ 13: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందించనున్నట్లు తహసీల్దార్లు శుక్రవారం ప్రకటించారు. లబ్ధిదారులు ఇంటి మంజూరు పత్రంతో జీపీ కార్యదర్శి, హౌసింగ్, ఎంపీడీవో సిఫారసు లేఖతో ట్రాక్టర్ నంబర్‌తో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే కూపన్ జారీ చేయనున్నట్లు వివరించారు. ట్రాక్టర్‌ను లబ్ధిదారులే సమకూర్చుకోవాలని తెలిపారు. ఈవిషయాన్ని నర్సింహులపేట తహసీల్దార్ రమేశ్‌బాబు, మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి, డోర్నకల్ తహసీల్దార్ ఇమ్మానియేలు ప్రకటించారు. డోర్నకల్‌లో సీఐ భూక్యా రాజేశ్, నాయకులు పాల్గొన్నారు.